GHMC
hmda
Growing Global
TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.

GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions

H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
గురువారం 12-11-2026 | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్



4,460 ఎకరాలకు సాగునీరు..

- ం డిసెంబర్ నాటికి రెడ్లకుంట లిఫ్ట్ ఇరిగేషన్ పనులు పూర్తి చేయాలి
- ం రూ.47.64 కోట్లతో నిర్మాణం.. 70 శాతం పనులు పూర్తి
- ం పెండింగ్ పనులను నాణ్యతతో వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు, కాంట్రాక్టర్లకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశం



2




8

ఆదివాసుల బతుకులను బుగ్గిపాలు చేసిన అటవీ అధికారులు!

అయ్యప్ప సొసైటీలో అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలి...

అనుమతులు, నిబంధనలు లేకుండానే బహుళ అంతస్తుల భవనాల నిర్మాణం

అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారంటూ వాసిలి చంద్రశేఖర్ ప్రసాద్ ఆరోపణ...



క్రైమ్ మిర్రర్ మాదాపూర్: హైటెక్ సిటీ సమీపంలోని అయ్యప్ప సొసైటీలో అక్రమ నిర్మాణాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయని, సంబంధిత అధికారులు వాటిపై చర్యలు తీసుకోవడం లేదని తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు, శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి వాసిలి చంద్రశేఖర్ ప్రసాద్ ఆరోపించారు. భవన నిర్మాణ అనుమతులు, సెట్‌బ్యాక్‌లు, పార్కింగ్, అగ్నిమాపక భద్రతా నిబంధనలు పాటించకుండా కొందరు బిల్డర్లు ఇష్టానుసారంగా బహుళ అంతస్తుల భవనాలు నిర్మిస్తున్నారని విమర్శించారు. ఇటీవల అంజయ్యనగర్‌లో 80 గజాల స్థలంలో నిర్మించిన ఏడంతస్తుల భవనం కూలి ఇద్దరు కార్మికులు మృతి చెందిన ఘటనను ప్రస్తావిస్తూ, ఇలాంటి ప్రమాదకర నిర్మాణాలపై అధికారులు ముందస్తుగా చర్యలు తీసుకోవాలని కోరారు.ఐఅయ్యప్ప సొసైటీలో జరుగుతున్న నిర్మాణాలపై ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి క్షేత్రస్థాయిలో పరిశీలన జరపాలని, నిబంధనలకు విరుద్ధంగా ఉన్న నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే అక్కడి గురుకుల్ ట్రస్ట్ భూములను కాపాడాలని విజ్ఞప్తి చేశారు.భవిష్యత్తులో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా సంబంధిత శాఖలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని వాసిలి చంద్రశేఖర్ ప్రసాద్ కోరారు.

4,460 ఎకరాలకు సాగునీరు..

కోదాడ, నవంబర్ 11 (క్రైమ్ మిర్రర్): కోదాడ నియోజకవర్గ రైతులకు సాగునీటి సౌకర్యం కల్పించే లక్ష్యంతో చేపట్టిన రెడ్లకుంట లిఫ్ట్ ఇరిగేషన్ పథకం పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర పౌర సరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం కోదాడ మండలం రెడ్లకుంట గ్రామ సమీపంలోని పాలేరు వాగుపై నిర్మిస్తున్న రెడ్లకుంట లిఫ్ట్ ఇరిగేషన్ పథకం పనులను మంత్రి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా తొలుత నిర్మాణంలో ఉన్న కాలువ పనులు, అండర్‌గ్రౌండ్ మోటార్లు, విద్యుత్ సబ్‌స్టేషన్ పనులను మంత్రి పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ప్రాజెక్టు నిర్మాణ పురోగతి, ఆయకట్టు వివరాలు, రైతులకు కలగనున్న ప్రయోజనాలపై చర్చించారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. రూ.47.64 కోట్ల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న రెడ్లకుంట లిఫ్ట్ ఇరిగేషన్ పథకం ద్వారా మొత్తం 4,460 ఎకరాలకు ఖరీఫ్, రబీ రెండు పంటల సీజన్లలో సాగునీరు అందించనున్నట్లు తెలిపారు. ఈ పథకం ద్వారా కోదాడ మండలంలోని ద్వారకుంట గ్రామంలో 66 ఎకరాలు, నల్లబండగూడెంలో 1,400 ఎకరాలు, కాపుగల్లులో 1,608 ఎకరాలు, కూచిపూడిలో 400 ఎకరాలు, రెడ్లకుంటలో 576 ఎకరాలు, చిమిరాలలో 410 ఎకరాలకు సాగునీరు అందుతుందని వివరించారు.430 కిలోవాట్ల సామర్థ్యం కలిగిన నాలుగు వీఠీ (ఐ) మోటార్ల ద్వారా ఆయకట్టుకు నీటిని సరఫరా చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా వివిధ సామాజిక వర్గాలకు చెందిన మొత్తం 1,486 కుటుంబాలకు ప్రయోజనం చేకూరనుందని తెలిపారు. వీరిలో ఓసీ వర్గానికి చెందిన 290 కుటుంబాలు, బీసీ వర్గానికి చెందిన 720 కుటుంబాలు, ఎస్టీ వర్గానికి చెందిన 30 కుటుంబాలు, ఎస్సీ వర్గానికి చెందిన 446 కుటుంబాలు ఉన్నట్లు వెల్లడించారు.ప్రస్తుతం ప్రాజెక్టు నిర్మాణ పనులు 70 శాతం పూర్తయ్యాయని, మిగిలిన పనులను డిసెంబర్ నెలాఖరు నాటికి పూర్తి చేయాలని మంత్రి స్పష్టం చేశారు. పనుల్లో ఎలాంటి నాణ్యతా లోపాలు లేకుండా, నిర్దేశించిన ప్రమాణాలను పాటిస్తూ వేగవంతంగా నిర్మాణాన్ని పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు. రైతులకు సాగునీరు అందించే ఈ పథకాన్ని నిర్దేశిత సమయంలో అందుబాటులోకి తీసుకురావడానికి అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, జిల్లా ఎస్పీ కె. నరసింహ, గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు, ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్ నాగభూషణం, మార్కెట్ కమిటీ చైర్మన్, వివిధ శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.





స్వాతంత్ర్య సమరయోధుల త్యాగస్ఫూర్తి విద్యార్థులకు ఆదర్శం కావాలి

o పట్టుదలతో చదివి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలి

o ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి: స్వాతంత్ర్య సమరయోధుల జీవితాలు, వారి త్యాగాలు, పోరాట స్ఫూర్తిని నేటి విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సూచించారు. విద్యార్థులు చిన్నతనం నుంచే ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని, వాటిని సాధించే దిశగా పట్టుదలతో విద్యనభ్యసించాలని పిలుపునిచ్చారు. బుధవారం కల్వకుర్తి పట్టణంలోని మైనార్టీ గురుకుల బాలికల జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ చంద్రకళ అధ్యక్షతన భారత తొలి విద్యాశాఖ మంత్రి, స్వాతంత్ర్య సమరయోధుడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు, జాతీయ విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. దేశానికి, విద్యారంగానికి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ, సమయాన్ని వృథా చేయకుండా క్రమశిక్షణతో ముందుకు సాగాలని సూచించారు. విద్య ద్వారానే జీవితంలో ఉన్నత స్థానాలను చేరుకోవచ్చని పేర్కొన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తుపై ఎన్నో ఆశలు పెట్టుకుంటారని, విద్యార్థులు బాగా చదివి మంచి ఉద్యోగాలు సాధించి వారి కలలను సాకారం చేయాలని ఆకాంక్షించారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ విద్యారంగానికి అందించిన సేవలు చిరస్మరణీయమని, ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరూ విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. చదువుతోపాటు దేశభక్తి, సేవాభావం, సామాజిక బాధ్యతను అలవర్చుకోవాలని, జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ఆత్మవిశ్వాసంతో అధిగమిస్తూ లక్ష్యం వైపు పయనించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్, వైస్ చైర్మన్ షాన్ వాజ్, మున్సిపల్ కమిషనర్ మహమూద్ షేక్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ ఠాగూర్ బాలాజీ సింగ్, మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, కౌన్సిలర్లు ఎజాజ్, రాజేష్, కల్వకుర్తి డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ గోలి సుదర్శన్ రెడ్డి, వెల్దండ మండల పీఏసీఎస్ చైర్మన్ భూపతి రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు విజయ్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి, కుడుముల చంద్రకాంత్ రెడ్డి, ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు జిల్లెల్ల రాములు, మార్కెట్ యార్డు డైరెక్టర్లు రమాకాంత్, మసూద్, మాజీ సర్పంచ్ దామోదర్ గౌడ్, సోపి, రేష్మ బేగం, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నగల దుకాణానికి కన్నం

నగల దుకాణం కు దుండగలు కన్నం వేశారు. ఆ కన్నంలో నుంచి లోపలికి ప్రవేశించి, బంగారం, వెండి నగలతో పాటు నగదు అపహరించారు. 24 గంటలు ప్రజలు సంచరించే జాతీయ రహదారి పక్కన, పోలీస్‌స్టేషన్‌కు అతి సమీపంలో ఉన్న దుకాణంలో దుండగలు చోరీకి పాల్పడటం మేడ్చల్‌లో కలం కలం సృష్టించింది. మేడ్చల్ పోలీసులు, బాధితుల కథనం ప్రకా రం...మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పక్కన శేషుమాల్ చౌదరి శ్రీ జగదాంబ జువెల్లర్స్ పేరుతో నగల దుకాణం నిర్వహిస్తున్నాడు. ఆదివారం ఆ యన దీపావళి పూజలు నిర్వహించి, దుకాణం మూసి వెళ్లిపోయాడు. సోమవారం దు కాణంను తెరవలేదు. మంగళవారం ఉద యం దుకాణం తీసి చూడగా దుకాణం లోపల ఉన్న చెక్క తలుపు విరిగి ఉంది. లోపలికి వెళ్లి చూడగా వెనుక ఉన్న గోడకు పెద్ద కన్నం వేసి ఉంది. దుండగలు వెనుక వైపు నుంచి దుకాణంకు కన్నం వేసి లోపలికి ప్రవేశించారు. ఆ తర్వాత అడ్డుగా ఉన్న చెక్క తలుపును సగం వరకు తొలగించి, నగలు విక్రయించే గదిలోకి వచ్చారు. అక్కడి నుంచి బంగారు, వెండి నగలు, డ్రాలో ఉన్న నగదును ఎత్తుకెళ్లారు.



ముక్కగల్ల యాదన్న--సంగారెడ్డి జిల్లా

చేవెళ్ల ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ అమలు చేయాలి: రుద్రారం శంకర్

పటాన్‌చెరు: చేవెళ్ల ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌లో ప్రకటించిన 12 హామీలను తక్షణమే అమలు చేయాలని ఎస్సీ హక్కుల పరిరక్షణ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు రుద్రారం శంకర్ డిమాండ్ చేశారు. ఈ నెల 14న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే రౌండ్ టేబుల్ సమావేశం కరపత్రాలను పటాన్‌చెరువులో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు బైండ్ల కుమార్, కె. గణేష్ భూపాల్ రావు, బయగళ్ల బలవంత్, డప్పు యాదయ్య, కర్నె శ్రీధర్, బయగళ్ల రాజు, క్యాసారం నవరతన్ తదితరులు పాల్గొన్నారు.ం

విద్యాభివృద్ధికి ఆజాద్ చేసిన సేవలు చిరస్మరణీయం!

రామారం పాఠశాలలో ఘనంగా జాతీయ విద్యా దినోత్సవం.. మౌలానా అబుల్ కలాం ఆజాద్‌కు ఘన నివాళి

క్రైమ్ మిర్రర్, యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో:- మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల రామారంలో జాతీయ విద్యా దినోత్సవం, భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించి, దేశ విద్యారంగానికి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు యు.సునీల్ కుమార్ మాట్లాడుతూ.. స్వతంత్ర భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రిగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ దేశంలో విద్యాభివృద్ధికి, అందరికీ విద్య అందించాలనే లక్ష్యానికి విశేష కృషి చేశారని కొనియాడారు.విద్య ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమని నమ్మిన గొప్ప విద్యావేత్తగా, తత్వవేత్తగా ఆయన దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆయన జన్మదినమైన నవంబర్ 11ను జాతీయ విద్యా దినోత్సవంగా జరుపుకోవడం విద్యారంగానికి చేసిన కృషికి తగిన గౌరవమని తెలిపారు. ప్రతి విద్యార్థి విద్యకు ప్రాధాన్యతనిస్తూ ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం.సుధాకర్, శ్రావణి,ప్రవళిక, విద్యార్థులు పాల్గొన్నారు.





పటాన్‌చెరు--దౌల్తాబాద్ రోడ్డుపై గుంతల గోల.. ప్రమాదాల మోత!

అధికారుల నిర్లక్ష్యంపై ప్రజాగ్రహం.. మరమ్మతులు ఎప్పుడంటూ నిలదీత!

అడుగడుగునా ప్రమాదాలు.. అధికారుల నిర్లక్ష్యంపై ప్రజాగ్రహం **రోడ్డు మరమ్మతులు ఎప్పుడు చేపడతారంటూ అధికారులను నిలదీస్తున్న ప్రజలు**



పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి, నవంబర్ 11: పటాన్‌చెరు--దౌల్తాబాద్ ప్రధాన రహదారి గుంతలమయంగా మారి ప్రయాణికులకు నరకం చూపిస్తోంది. రహదారిపై ఎక్కడ చూసినా పెద్దపెద్ద గుంతలు ఏర్పడటంతో నిత్యం ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు ఇదే రహదారిపై ప్రయాణిస్తున్నప్పటికీ మరమ్మతుల విషయంలో ఎందుకు స్పందించడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇటీవల మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి చిన్నకంజర్ల గ్రామంలో అధికారిక కార్యక్రమాలకు హాజరయ్యేందుకు ఇదే రహదారిపై ప్రయాణించినప్పటికీ రోడ్డు దుస్థితిపై స్పందించకపోవడం ఏమిటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. గత ఏడాది నుంచే రోడ్డు పనులకు నిధులు మంజూరయ్యాయని నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ నాయకులు చెబుతున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో మాత్రం పనులు ప్రారంభం కాకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ఈ రహదారి పటాన్‌చెరు నుంచి మెదక్, సిద్దిపేటతో పాటు ఉమ్మడి నల్గొండ, నిజామాబాద్ జిల్లాలకు వెళ్లే ప్రయాణికులకు కీలక మార్గంగా ఉంది. దౌల్తాబాద్ నుంచి పటాన్‌చెరు పారిశ్రామిక ప్రాంతాలకు, హైదరాబాద్ ఐటీ కారిడార్‌లోని హైటెక్ సిటీకి నిత్యం వేలాది మంది రాకపోకలు సాగిస్తుంటారు. ఇంతటి ప్రాధాన్యత కలిగిన రహదారి అధ్వానంగా మారినా పట్టించుకునే వారు కరువయ్యారని ప్రజలు మండిపడుతున్నారు. గుంతల కారణంగా ఆర్టీసీ బస్సులు తరచూ మరమ్మతులకు గురవుతున్నాయని, నర్సాపూర్ ఆర్టీసీ డిపోకు చెందిన బస్సుల పరిస్థితి మరింత దారుణంగా మారుతోందని ప్రయాణికులు చెబుతున్నారు. బస్సులు నిలిచిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ద్విచక్ర వాహనదారులు గుంతల్లో పడి ప్రమాదాలకు గురవుతుండగా, భారీ వాహనాలు, కార్లు గుంతలను తప్పించుకునే క్రమంలో చిన్న వాహనాలను ఢీకొనే పరిస్థితులు ఏర్పడుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఖరీదైన వాహనాలు సైతం దెబ్బతింటున్నాయని వాహనదారులు వాపోతున్నారు. రోడ్డు మరమ్మతులు వెంటనే చేపట్టాలని ప్రజలు పలుమార్లు నిరసనలు తెలిపినా అధికారుల్లో స్పందన కనిపించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రహదారుల పరిస్థితి దిగజారిందని కొందరు ప్రజలు విమర్శిస్తుండగా, గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలో రోడ్లు మెరుగ్గా ఉండేవని అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి పటాన్‌చెరు--దౌల్తాబాద్ రహదారికి తక్షణమే మరమ్మతులు చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. నిత్యం వేలాది మంది ప్రయాణించే ఈ మార్గంలో ప్రమాదాలు జరిగి ప్రాణనష్టం సంభవించిన తర్వాతే అధికారులు మేల్కొంటారా అంటూ నిలదీస్తున్నారు. ప్రజల ఆగ్రహాన్ని ప్రభుత్వం గుర్తించి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

చేవెళ్ల ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌ను తక్షణమే అమలు చేయాలి: రుద్రారం శంకర్



ఈ నెల 14న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రౌండ్ టేబుల్ సమావేశం

పటాన్‌చెరువులో సమావేశ కరపత్రాలను ఆవిష్కరించిన ఎస్సీఆర్‌పీఎస్ నాయకులు

పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి నవంబర్ 11: చేవెళ్ల వేదికగా కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌ను తక్షణమే అమలు చేయాలని ఎస్సీ హక్కుల పరిరక్షణ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ నెల 14వ తేదీన హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించనున్న రౌండ్ టేబుల్ సమావేశానికి సంబంధించిన కరపత్రాలను పటాన్‌చెరువులోని అంబేద్కర్ భవన్ వద్ద ఆవిష్కరించారు. ఎస్సీ హక్కుల పరిరక్షణ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, జాతీయ ఉపాధ్యక్షులు రుద్రారం శంకర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రుద్రారం శంకర్ మాట్లాడుతూ.. 2023 ఆగస్టు 26న చేవెళ్లలో నిర్వహించిన ప్రజాగర్జన సభలో ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, అప్పటి తెలంగాణ పీసీసీ అధ్యక్షులు, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మల్లు భట్టి విక్రమార్కలు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఎస్సీ, ఎస్టీల అభివృద్ధి కోసం 12 అంశాలతో కూడిన డిక్లరేషన్‌ను అమలు చేస్తామని ప్రకటించారని గుర్తుచేశారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి దాదాపు మూడేళ్లు కావస్తున్నప్పటికీ ఇప్పటివరకు ఒక్క అంశాన్ని కూడా అమలు చేయకపోవడం విచారకరమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే, దళితులకు న్యాయం చేయాలనే సంకల్పం ఉంటే చేవెళ్ల వేదికగా ప్రకటించిన 12 అంశాలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీల హక్కుల పరిరక్షణ, సామాజిక అభివృద్ధి కోసం ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా టెలికమ్యూనికేషన్ సభ్యులు బైండ్ల కుమార్, జాతీయ షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సంఘం ప్రధాన కార్యదర్శి కె. గణేష్ భూపాల్ రావు, జాతీయ ఉపాధ్యక్షులు బయగళ్ల బలవంత్, తెలంగాణ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ డప్పు యాదయ్య, అంబేద్కర్ సేవా సమితి అధ్యక్షులు బయగళ్ల కృష్ణ, కార్యదర్శి కర్నె శ్రీధర్, ఉపాధ్యక్షులు బయగళ్ల రాజు, సంఘ నాయకులు బ్యాతోల్ వెంకటేష్, బయగళ్ల కృష్ణ, న్యాయవాది క్యాసారం నవరతన్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల పనితీరుపై డీడబ్ల్యూఓ సమీక్ష

పోషణ్ ట్రాకర్‌లో నమోదులు పక్కాగా ఉండాలి.. లబ్ధిదారులకు నాణ్యమైన సేవలందించాలి



క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి: కల్వకుర్తి ఐసీడీఎస్ ప్రాజెక్ట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రాజెక్ట్ స్థాయి సమావేశానికి జిల్లా మహిళా, శిశు సంక్షేమ అధికారి (డీడబ్ల్యూఓ) హాజరై అంగన్‌వాడీ కేంద్రాల పనితీరుపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. సమావేశంలో ప్రధానంగా పోషణ్ ట్రాకర్‌లో లబ్ధిదారుల వివరాల నమోదు, అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణ, చిన్నారుల ఎదుగుదల పర్యవేక్షణ, గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు అందిస్తున్న సేవల అమలు తీరుపై చర్చించారు. అలాగే న్యూట్రి హెల్త్ ట్రాకింగ్ సిస్టమ్ కు సంబంధించిన అంశాలను సమీక్షించారు. ఈ సందర్భంగా డీడబ్ల్యూఓ మాట్లాడుతూ.. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో అన్ని కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. పోషణ్ ట్రాకర్‌లో లబ్ధిదారుల వివరాలను ఎప్పటికప్పుడు ఖచ్చితంగా నమోదు చేయాలని, గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు నాణ్యమైన సేవలు అందించాలని ఆదేశించారు. పోషకాహార పంపిణీలో నిర్లక్ష్యం వహించకుండా, ఎన్‌హెచ్‌టీఎస్‌కు సంబంధించిన వివరాలు, ఇతర రికార్డులను క్రమబద్ధంగా నిర్వహించాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో డీడబ్ల్యూఓతో పాటు సీనియర్ అసిస్టెంట్, డీసీ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

కళ్యా తండాలో వైభవంగా ముత్యాలమ్మ పండుగ.. పాల్గొన్న ముచ్చర్ల జనార్దన్ రెడ్డి



క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (ఊర్కొండ): ఊరుకొండ మండలంలోని రాచాలపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని కళ్యా తండాలో బీజేపీ మండల నాయకులు రవి నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముత్యాలమ్మ పండుగ వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు బీజేపీ రాష్ట్ర నాయకులు, నాగర్‌కర్నూల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు, కరాటే అసోసియేషన్ చైర్మన్ ముచ్చర్ల జనార్దన్ రెడ్డి (ఎంజేఆర్) హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా ముత్యాలమ్మ అమ్మవారి పూజా కార్యక్రమాల్లో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. గ్రామీణ ప్రాంతాల్లో తరతరాలుగా వస్తున్న ఆధ్యాత్మిక సంప్రదాయాలు, సంస్కృతి, ఆచారాలను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఇలాంటి పండుగలు గ్రామ ప్రజల మధ్య ఐక్యత, సోదరభావాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల నాయకులు కొమ్ము శ్రీను, సందీప్ కుమార్, దుబ్బ రాములు, బండి మల్లేష్, ఆంజనేయులు, ప్రసాద్ నాయక్, కుమార్ నాయక్, ప్రవీణ్ నాయక్ తదితరులు, గ్రామస్తులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

కార్తిక మాసోత్సవాలకు ముస్తాబైన ప్రాచీన శివరామక్షేత్రాలయం

విద్యుత్ దీపాలంకరణల వెలుగుల్లో ఆలయ సౌందర్యం..

భక్తిభావంతో శివనామస్మరణ



మునుగోడు క్రైమ్ మిర్రర్, అక్టోబర్ 11: కార్తిక మాసం వచ్చిందంటే చాలు.. ప్రతి హృదయంలో భక్తిభావం వెల్లివిరుస్తుంది. హరహర మహాదేవ.. శంభో శంకర నామస్మరణతో శివాలయాలు మార్మోగుతాయి. ఈ నేపథ్యంలో మునుగోడు మండల కేంద్రంలోని అత్యంత ప్రాచీనమైన శ్రీ శివరామక్షేత్రాలయం కార్తిక మాసోత్సవాలకు సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. ఆలయ ప్రాంగణమంతా విద్యుత్ దీపాలంకరణలతో ప్రకాశిస్తూ భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని కలిగిస్తోంది.



కార్తిక మాసం.. శివభక్తికి ప్రతీక

హిందూ సంప్రదాయంలో కార్తిక మాసానికి విశేషమైన ప్రాధాన్యత ఉంది. ఈ మాసంలో శివారాధన, దీపారాధన, ఉపవాసాలు, అభిషేకాలు చేయడం ఎంతో పుణ్యప్రదంగా భక్తులు భావిస్తారు. ప్రతి ఏటా ఈ ఆలయంలో కార్తిక మాసోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. కార్తిక మాసం ప్రారంభం కావడంతో ఇప్పటికే పెద్ద సంఖ్యలో భక్తులు శివమాలధారణ చేసి నియమనిష్ఠలతో స్వామివారిని ఆరాధిస్తున్నారు.

ఒకే ఆలయంలో పలు దేవతామూర్తుల కొలువు

ఈ ప్రాచీన శివరామక్షేత్రాలయంలో పరమశివుడితో పాటు అమ్మవారు, శ్రీ సీతారామచంద్రస్వామి, హనుమంతుడు తదితర దేవతామూర్తులు కొలువై ఉండటం ప్రత్యేకత. దీంతో నిత్యం భక్తులు ఆలయానికి విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ దైవదర్శనం చేసుకుంటున్నారు. కార్తిక మాసంలో ఈ ఆలయానికి వచ్చే భక్తుల సంఖ్య మరింత పెరుగుతుంది.

కార్తిక పౌర్ణమికి ఆకాశదీపం.. జ్వాలాతోరణం

కార్తిక పౌర్ణమి సందర్భంగా ఆలయంలో ఆకాశదీపం, జ్వాలాతోరణం వంటి విశేష ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. అదేవిధంగా కార్తిక దీపోత్సవం, వనభోజనాల కార్యక్రమాలను కూడా ప్రతి ఏటా భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. ఈ వేడుకల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావడం విశేషం.

ఆలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలి : సర్పంచ్ రమాదేవి



మునుగోడు మండల కేంద్రంలోని శ్రీ ప్రాచీన శివరామక్షేత్రాలయం ఎంతో పురాతనమైన, విశిష్టమైన పుణ్యక్షేత్రమని సర్పంచ్ రమాదేవి పేర్కొన్నారు. ఈ ఆలయాన్ని దర్శించుకుంటే కోరిన కోరికలు నెరవేరుతాయనే అపారమైన విశ్వాసం భక్తుల్లో ఉందన్నారు. కార్తిక మాసంలో నిర్వహించే ఉత్సవాలకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారి ఆశీస్సులు పొందాలని కోరారు. ఆలయానికి ఎంతో చరిత్ర, ఆధ్యాత్మిక ప్రాధాన్యత ఉన్నందున దీని అభివృద్ధికి గ్రామ ప్రజలు, భక్తులు, దాతలు, ప్రజాప్రతినిధులు ప్రతి ఒక్కరూ తమవంతు సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఆలయ అభివృద్ధి అంటే కేవలం నిర్మాణాల అభివృద్ధి మాత్రమే కాదని, మన సంస్కృతి, సంప్రదాయాలు, భక్తి వారసత్వాన్ని భావితరాలకు అందించే పవిత్ర బాధ్యత అని పేర్కొన్నారు.

కళ్లాల్లో ఉన్న ధాన్యాన్ని ప్రభుత్వం తక్షణమే కొనుగోలు చేయాలి

రైతులను ఇబ్బందులకు గురిచేయకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలను వేగవంతం చేయాలి

బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు

మాజీ సర్పంచ్-బచ్చనబోయిన దేవేందర్



క్రైమ్ మిర్రర్, సంస్థాన్ నారాయణపురం:- కళ్లాల్లో రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యం కొనుగోలు కోసం ఎదురుచూస్తున్నారని, ప్రభుత్వం తక్షణమే స్పందించి కళ్లాల్లో ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని బచ్చనబోయిన దేవేందర్ యాదవ్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు, మాజీ సర్పంచ్ డిమాండ్ చేశారు. అకాల వర్షాలు, వాతావరణ మార్పుల కారణంగా రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని తెలిపారు. ధాన్యం కొనుగోలులో జాప్యం జరిగితే రైతులు ఆర్థికంగా నష్టపోయే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి, ప్రతి గింజను కొనుగోలు చేయాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని కోరారు. కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించిన డబ్బులను కూడా రైతుల ఖాతాల్లో వెంటనే జమ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా తక్షణమే పరిష్కరించాలని బచ్చనబోయిన దేవేందర్ యాదవ్ కోరారు.

పిఆర్టీయుటిఎస్ జిల్లా సంఘ భవన నిర్మాణ పనులకు శ్రీకారం

మొదటి కాంక్రీట్ స్లాబ్ పనులకు పూజా కార్యక్రమాలు

సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి, నవంబర్ 11: సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని బైపాస్ రోడ్డులో పిఆర్టీయుటిఎస్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న నూతన జిల్లా సంఘ భవనం మొదటి కాంక్రీట్ స్లాబ్ పనులకు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు ఎ. మాణయ్య, ప్రధాన కార్యదర్శి ఎం. విఠల్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు తులసీరామ్ రాథోడ్ పూజల్లో పాల్గొని భవన నిర్మాణ పనులు ఎలాంటి ఆటంకాలు లేకుండా పూర్తికావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పూర్వ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ. ప్రభు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు డి. శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షులు సీహెచ్. చంద్రశేఖర్, ఎం. మజీద్, పటాన్‌చెరు మండల అధ్యక్షులు ఎస్. రామానుజం, కొండాపూర్ మండల అధ్యక్షులు పి. దామోదర్, కార్యదర్శి ఎస్. లక్ష్మణ్‌తో పాటు రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి నాయకులు పాల్గొన్నారు.





ఎస్ఎఫ్ఐ జిల్లా 9వ మహాసభలను జయప్రదం చేయండి

ఈ నెల 29, 30 తేదీల్లో సంగారెడ్డిలో మహాసభలు

సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి, నవంబర్ 11: ఈ నెల 29, 30 తేదీల్లో సంగారెడ్డిలో నిర్వహించనున్న ఎస్ఎఫ్ఐ జిల్లా 9వ మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్, కార్యదర్శి అర్జున్ పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా కేంద్రంలో మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విద్యా వ్యతిరేక విధానాలపై ఎస్ఎఫ్ఐ నిరంతరం పోరాడుతోందన్నారు. మహాసభల్లో భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణ రూపొందించడంతో పాటు నూతన జిల్లా కమిటీని ఎన్నుకోనున్నట్లు తెలిపారు. విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకురాలు శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

మంగంపేటలో పరిశ్రమ ఏర్పాటు కలగానే మిగిలిందా

నాలుగేళ్లుగా నిరుపయోగంగా 18 ఎకరాల స్థలం..

యువతకు ఉపాధి ఎప్పుడు

పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి, నవంబర్ 11: జిన్నారం మండలం మంగంపేట గ్రామ శివారులోని సర్వే నంబర్ 55లో 18 ఎకరాలకు పైగా స్థలాన్ని 2022లో ఆజాద్ ఇంజనీరింగ్ పరిశ్రమకు కేటాయించినప్పటికీ ఇప్పటివరకు నిర్మాణ పనులు ప్రారంభం కాలేదని గ్రామ యువజన నాయకుడు మాచబోయిన శ్రీకాంత్ ఆవేదన వ్యక్తం చేశారు. స్థలం చుట్టూ కంచె ఏర్పాటు చేసి వదిలేశారని, పరిశ్రమ ఏర్పాటుతో స్థానిక యువత, మహిళలకు ఉపాధి లభిస్తుందన్న ఆశలు నిరాశగా మిగిలాయని అన్నారు. సంబంధిత అధికారులు పరిశ్రమ యాజమాన్యంతో మాట్లాడి గ్రామంలో ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించి పరిశ్రమ నిర్మాణ పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.





ఓటరు జాబితా సవరణ పారదర్శకంగా చేపట్టాలి

- డిసెంబర్ 30న తుది ఓటరు జాబితా ప్రచురణ
- ఎస్ఐఆర్ ప్రక్రియను నిర్ణీత గడువులో పూర్తి
- జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్

క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (నాగర్ కర్నూల్): ఓటరు జాబితా ప్రత్యేక ఓటర్ల రివిజన్ సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా డిసెంబర్ 30వ తేదీన తుది ఓటర్ల జాబితాను ప్రచురించనున్నట్లు జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ తెలిపారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం చర్యలు చేపడుతోందని, ఇందులో భాగంగా బుధవారం నాగర్ కర్నూల్ కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్, అదనపు కలెక్టర్ బి. చెన్నయ్యతో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్ఐఆర్ ప్రక్రియ అమలు, ఓటరు జాబితా సవరణ, పేర్ల నమోదు, తొలగింపు, మార్పులు, చేర్పులు, అభ్యంతరాలు, క్లెయిమ్‌ల స్వీకరణ తదితర అంశాలపై కలెక్టర్ సమగ్రంగా వివరించారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో రాజకీయ పార్టీల ప్రతినిధులు భాగస్వాములై, అవసరమైన సూచనలు, అభ్యంతరాలను నిర్ణీత గడువులోగా సమర్పించాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ మాట్లాడుతూ.. ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ఓటరు జాబితాలో పేర్ల నమోదు, తొలగింపు, మార్పులు, చేర్పులకు సంబంధించి ఎన్నికల సంఘం నిర్దేశించిన గడువులోగా అభ్యంతరాలు, క్లెయిమ్‌లు సమర్పించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ సమయంలో అందిన ప్రతి అభ్యంతరాన్ని, క్లెయిమ్‌ను సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, నిబంధనలకు అనుగుణంగా పరిష్కరిస్తారని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. అలాగే అభ్యంతరాలు, క్లెయిమ్‌ల స్వీకరణతో పాటు వాటి పరిశీలన, పరిష్కార ప్రక్రియ పూర్తయిన అనంతరం



తదుపరి దశలో కొత్తగా ఓటరుగా నమోదు కావాలనుకునే వారి నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నట్లు వెల్లడించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించే దిశగా ఓటరు జాబితా సవరణ ప్రక్రియను బాధ్యతాయుతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. ఓటరు జాబితాలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా సంబంధిత అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని, రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ ప్రక్రియను ముందుకు తీసుకెళ్లాలని కలెక్టర్ సూచించారు. ఓటరు జాబితా తయారీలో పారదర్శకత, నిష్పక్షపాత ధోరణి, నిబంధనల అమలు అత్యంత ముఖ్యమని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం అన్ని కార్యక్రమాలను నిర్ణీత గడువులోగా పూర్తి చేసి, డిసెంబర్ 30న తుది ఓటరు జాబితా ప్రచురణకు అవసరమైన చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ ప్రక్రియ విజయవంతంగా పూర్తయ్యేందుకు అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు సమన్వయంతో సహకరించాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎండి హుస్సేన్ , బాలకృష్ణ, ఎండి హబీబ్, పర్వతాలు, రాజేందర్, వెంకటయ్య, ఎన్నికల విభాగం సూపరిండెంట్ రవి కుమార్, ఎన్నికల డిటీ కల్పన సంబంధిత ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

యువత ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణతో లక్ష్య సాధన దిశగా ముందుకు సాగాలి

-కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్

క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (నాగర్ కర్నూల్): నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టరేట్ లోని ప్రజావాణి సమావేశం మందిరంలో యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా స్థాయి యువజనోత్సవాలను నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. స్వామి వివేకానంద ఆశయాలు, యువతకు ఆయన అందించిన సందేశాలు నేటి తరానికి ఎంతో స్ఫూర్తిదాయకమని అన్నారు. యువత ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, పట్టుదలతో తమ లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధన దిశగా ముందుకు సాగాలని సూచించారు. దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని, సమాజ అభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషించాలని, యువతలోని కళాత్మక, సృజనాత్మక ప్రతిభను వెలికితీసేందుకు యువజనోత్సవాలు చక్కటి వేదికలని కలెక్టర్ పేర్కొన్నారు. యువతలో దాగి ఉన్న కళాత్మక, సృజనాత్మక ప్రతిభను వెలికితీసేందుకు యువజనోత్సవాలు చక్కటి వేదికగా నిలుస్తాయని కలెక్టర్ తెలిపారు. విద్యతో పాటు కళలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ఇతర సృజనాత్మక రంగాల్లోనూ యువత తమ ప్రతిభను ప్రదర్శించాలని సూచించారు. ఇలాంటి కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొంటూ తమ నైపుణ్యాలను మరింత మెరుగుపరుచుకోవాలని, జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచిన యువతకు రాష్ట్ర, జాతీయ స్థాయిలో మరిన్ని అవకాశాలు కల్పించేలా ప్రోత్సహించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఎజిల్లా స్థాయి యువజనోత్సవాల్లో భాగంగా జానపద నృత్యం, జానపద గానం, చిత్రలేఖనం, వీధి నాటకం, కవితా రచన తదితర ఐదు విభాగాల్లో పోటీలు నిర్వహించారు. 15 నుంచి 29 సంవత్సరాల వయస్సు గల జిల్లాకు చెందిన యువతీ యువకులు ఈ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. జానపద నృత్యం, జానపద గాన విభాగాల్లో బృంద ప్రదర్శనలు నిర్వహించగా, చిత్రలేఖనం, వీధి నాటకం, కవితా రచన విభాగాల్లో యువత తమ ప్రతిభను చాటుకున్నారు. ప్రతి విభాగంలోనూ ప్రతిభ కనబరిచి మొదటి స్థానం సాధించిన విజేతలను రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేసి ఈ యువజనోత్సవాలతో గ్రామీణ ప్రాంతాల్లోని యువతి యువకుల ప్రతిభను వెలికితీయడంతో పాటు వారిలో ఆత్మవిశ్వాసం, సృజనాత్మకతను పెంపొందించేందుకు దోహదపడతాయని ఈ అవకాశాన్ని యువతి యువకులు అందిపుచ్చుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో, అదనపు కలెక్టర్ దేవ సహాయం, అదనపు ఎస్పీ వెంకటేశ్వర్లు, యువజన, క్రీడల శాఖ అధికారులు, వివిధ మండలాల నుంచి హాజరైన యువతీ యువకులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



ఇసుక క్వారీల్లో అధికారుల హడావుడి?



అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ జరిపి లోడింగ్ చార్జీలు తగ్గించాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిన నేపథ్యంలో ఇప్పుడు అసలు ప్రశ్న మొదలైంది. ఈ ఆదేశాలు కేవలం అధికారుల పర్యటన జరిగిన రోజుకే పరిమితమవుతాయా? లేక ఇకపై అన్ని క్వారీల్లోనూ నిర్ణీత చార్జీలే అమలవుతాయా? అన్నది తేలాల్సి ఉంది. అధికారుల పర్యవేక్షణ ఉన్నప్పుడు మాత్రమే నిబంధనలు గుర్తుకు వస్తాయా? పర్యవేక్షణ ముగిసిన తర్వాత మళ్లీ పాత పద్ధతులే కొనసాగుతాయా? అన్న అనుమానాలు లారీ వర్గాల్లో వ్యక్తమవుతున్నాయి.

డ్రైవర్లకు శిక్ష ఎందుకు?

క్వారీల్లో లోడింగ్ నిలిపివేయడంతో ఇసుక కోసం వచ్చిన లారీ డ్రైవర్లు రహదారులపై పడిగాపులు కాస్తున్నారు. ఇప్పటికే ప్రయాణ ఖర్చులు, డీజిల్ వ్యయాలు, ఇతర నిర్వహణ భారాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న డ్రైవర్లకు ఈ పరిణామం మరింత భారంగా మారింది. అదనపు వసూళ్ల ఆరోపణలపై విచారణ జరగాలి. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవాలి. కానీ ఆ ప్రక్రియలో అమాయక లారీ డ్రైవర్లు, వాహన యజమానులు ఇబ్బందులు పడకుండా అధికారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాల్సిన అవసరం ఉంది.

అధికారులను మభ్యపెట్టే ప్రయత్నమా?

ఇప్పటివరకు అదనపు వసూళ్లు జరుగుతున్నాయన్న ఆరోపణలు ఎదుర్కొంటున్న క్వారీల్లో అధికారులు క్షేత్రస్థాయి పర్యవేక్షణకు రావడంతో లోడింగ్ ప్రక్రియ నిలిచిపోవడం పలు సందేహాలకు తావిస్తోంది. అధికారుల ఆదేశాలను అమలు చేయడానికి బదులుగా లోడింగ్ పూర్తిగా నిలిపివేయడం వెనుక కారణాలేమిటి? లోడింగ్ చార్జీలను తగ్గించి కార్యకలాపాలు కొనసాగించలేరా? అధికారుల పర్యవేక్షణ సమయంలో పరిస్థితిని సాధారణంగా చూపించి, అసలు సమస్యను పక్కదారి పట్టించే ప్రయత్నమేమైనా జరుగుతోందా? అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. అయితే ఈ అనుమానాలపై క్వారీ యాజమాన్యాల వివరణ కూడా అవసరం. వాస్తవ పరిస్థితులను అధికారులు స్వతంత్రంగా పరిశీలించి స్పష్టత ఇవ్వాలి.

క్రైమ్ మిర్రర్ ప్రశ్నిస్తున్నది ఇదే..!!

ఇసుక క్వారీల్లో లోడింగ్ చార్జీలకు సంబంధించి ప్రభుత్వం లేదా సంబంధిత శాఖ నిర్ణయించిన ధరల వివరాలను బహిరంగంగా ప్రదర్శించాలి. ప్రతి లారీకి వసూలు చేస్తున్న మొత్తానికి అధికారిక రసీదు ఇవ్వాలి. నిర్ణీత ధరలకు మించి వసూలు చేస్తున్నారన్న ఆరోపణలు నిజమైతే బాధ్యులపై చర్యలు తీసుకోవాలి. అలాగే బుధవారం నిలిచిపోయిన లోడింగ్ ప్రక్రియ ఎప్పుడు పునఃప్రారంభమవుతుంది? తగ్గించిన చార్జీలు అన్ని క్వారీల్లో ఒకే విధంగా అమలవుతాయా? అధికారుల పర్యవేక్షణ నిరంతరం కొనసాగుతుందా? అన్న అంశాలపై స్పష్టమైన ప్రకటన రావాల్సి ఉంది. ఒక్కరోజు తనిఖీలతో సమస్యలు పరిష్కారం కావు.. నిరంతర నిఘా, పారదర్శకమైన వసూళ్లు, నిబంధనల కఠిన అమలుతోనే అక్రమాలకు అడ్డుకట్ట పడుతుంది. అధికారుల ఆదేశాలు కాగితాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో అమలవుతాయా? లేక అధికారుల పర్యవేక్షణ ముగియగానే పరిస్థితి మళ్లీ మొదటికొస్తుందా? వేచి చూడాలి. ఇది ఎవరికో వ్యతిరేకంగా చేస్తున్న పోరాటం కాదు.. ప్రజాధనం, ప్రభుత్వ నిబంధనలు, లారీ కార్మికుల ప్రయోజనాల పరిరక్షణ కోసం క్రైమ్ మిర్రర్ వేస్తున్న ప్రశ్న.

నిఘా వ్యవస్థ నిద్రిస్తే.. 'క్రైమ్ మిర్రర్' కాపు కాస్తుంది!

క్రైమ్ మిర్రర్

పల్గుల-3 క్వారీలో అదనపు వసూళ్లపై నిఘా ఏది?

- లోడింగ్ చార్జీల పేరుతో అదనపు వసూళ్ల ఆరోపణలు.. విచారణ ఎప్పుడు?
- ఇసుక లారీల దూకుడుతో ప్రజల ప్రాణాలకు ముప్పు
- దుమ్ము ధూళితో వంటలకు నష్టం.. రైతులకు న్యాయం జరిగేదెప్పుడు?



అమీన్‌పూర్‌లో సదర్ ఉత్సవాల్లో పాల్గొన్న కాట సునీత

రాగం బ్రదర్స్, మెండే కుటుంబం ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు



అమీన్‌పూర్, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి, నవంబర్ 11: అమీన్‌పూర్‌లో రాగం బ్రదర్స్, మెండే కుటుంబం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన సదర్ ఉత్సవం--2026 వేడుకల్లో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు కాట సునీత ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు, స్థానిక ప్రజలతో కలిసి వేడుకల్లో పాల్గొని యాదవ సోదరులతో ఆత్మీయంగా మమేకమయ్యారు. సదర్ ఉత్సవం యాదవ సోదరుల సంస్కృతి, సంప్రదాయాలు, ఐక్యతకు ప్రతీక అని కాట సునీత పేర్కొన్నారు. తరతరాలుగా వస్తున్న సంప్రదాయాలను భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ఉత్సవాలను ఘనంగా నిర్వహించిన రాగం బ్రదర్స్, మెండే కుటుంబ సభ్యులు, నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. ఈ వేడుకల్లో అమీన్‌పూర్ స్థానిక ప్రజలు, యాదవ సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఆయన స్మృతి పెంతుకోస్తు మినిస్ట్రీస్ ద్వితీయ వార్షికోత్సవం ఘనంగాలి

క్రైమ్ మిర్రర్ హఫీజ్‌పేట్: శేరిలింగంపల్లి నియోజకవర్గం హఫీజ్‌పేట్ డివిజన్ అంబేద్కర్ నగర్‌లో గల ఆయన సన్నిధి పెంతుకోస్తు మినిస్ట్రీస్ ద్వితీయ వార్షికోత్సవాన్ని పాస్టర్ ఇమ్మానియేల్ (శ్రీను) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దైవజనులు పాస్టర్ జోసెఫ్ ప్రకాష్ విచ్చేసి సందేశాన్ని అందించారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు పాస్టర్ ఇమ్మానియేల్ మాట్లాడుతూ, దేవుని కృపను బట్టి రెండు సంవత్సరాలు పూర్తయినందుకు ప్రభువైన ఏసుక్రీస్తుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. పాస్టర్ జోసెఫ్ ప్రకాష్ విచ్చేసి సందేశం పంచుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. సంఘ సభ్యులు పాటలతో కార్యక్రమాన్ని అలరించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ రవి కుమార్, పాస్టర్ స్వామి దాస్, సంఘ సభ్యులు, బస్తీ వాసులు పాల్గొన్నారు.



విద్య సమాజ, దేశ ప్రగతికి పునాది

ఘనంగా జాతీయ విద్యా దినోత్సవ వేడుకలు



సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి, నవంబర్ 11: విద్య సమాజ అభివృద్ధికి, దేశ ప్రగతికి పునాది అని జిల్లా అదనపు కలెక్టర్లు పాండు, సంగీత పేర్కొన్నారు. జాతీయ విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకుని కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశ తొలి విద్యాశాఖ మంత్రిగా ఉన్నత విద్యాసంస్థల స్థాపన, యూజీసీ ఏర్పాటు, సాంకేతిక విద్యాభివృద్ధికి ఆజాద్ చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. ప్రతి ఒక్కరూ విద్యకు ప్రాధాన్యతనిస్తూ ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో హౌసింగ్ పీడీ చలపతిరావు, జిల్లా అధికారులు, మైనారిటీ సంక్షేమ శాఖ, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.



శంకర్‌పల్లి బస్టాండ్‌లో స్టార్ ప్లస్ హాస్పిటల్ ఉచిత వైద్య శిబిరం

ప్రజలకు వైద్య పరీక్షలు.. ఉచితంగా మందుల పంపిణీ

క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి : శంకర్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని బస్టాండ్ ఆవరణలో స్టార్ ప్లస్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో ప్రజలకు వైద్యులు వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి, ఆరోగ్య సమస్యలపై తగిన సూచనలు అందించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ప్రజలు ఈ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు సూచించారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ కాంగ్రెస్ నాయకులు రాజేశ్వర్ గౌడ్, రఘునందన్ రెడ్డి, సతీష్, కో ఆప్షన్ సభ్యులు మొయిన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ప్రశాంత్ పాల్గొన్నారు.

భూ రీసర్వే పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాలి

రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి



క్రైమ్ మిర్రర్/రంగారెడ్డి ప్రతినిధి, నవంబర్ 11: భూ రీసర్వే ప్రక్రియలో ప్రతి రైతుకు సంబంధించిన భూములను క్షేత్రస్థాయిలో కచ్చితంగా గుర్తించి, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పారదర్శకంగా నిర్వహించాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం ఇబ్రహీంపట్నం మండలం రాందాస్‌పల్లి గ్రామంలో చేపట్టిన భూ రీసర్వే ప్రక్రియను ఆయన క్షేత్రస్థాయిలో ప్రత్యక్షంగా పరిశీలించారు. సర్వే నిర్వహణ తీరు, రైతుల భూముల హద్దుల గుర్తింపును పరిశీలించి అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. భవిష్యత్తులో ఎలాంటి భూ వివాదాలు తలెత్తకుండా ప్రతి రైతు భూమి సరిహద్దులను స్పష్టంగా నిర్ధారించాలని తెలిపారు. సర్వే నిర్వహణకు కనీసం 24 గంటల ముందుగానే సంబంధిత గ్రామంలోని పట్టాదారులకు నోటీసులు అందించాలని, ఆ వివరాలను రికార్డుల్లో నమోదు చేయాలని స్పష్టం చేశారు. నోటీసులు అందుకుని హాజరైన వారి వివరాలతో పాటు హాజరుకాని వారి వివరాలను కూడా రికార్డు చేయాలన్నారు. కేవలం సర్వే నంబర్ల ప్రాతిపదికన మాత్రమే కాకుండా రైతుల వారీగా భూములను గుర్తించి, క్షేత్రస్థాయిలో ఫ్లాగ్‌లు ఏర్పాటు చేస్తూ వారి సమక్షంలోనే సర్వే నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. క్షేత్రస్థాయి సర్వే వివరాలకు, రెవెన్యూ రికార్డులకు వ్యత్యాసాలు ఉంటే నిబంధనల ప్రకారం పరిష్కరించాలని ఆదేశించారు. సర్వే ప్రక్రియపై రైతులకు పూర్తి అవగాహన కల్పిస్తూ వారి సందేహాలను నివృత్తి చేయాలన్నారు. అధికారులు ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా బాధ్యతాయుతంగా పనిచేయాలని పేర్కొన్నారు. భూ రీసర్వే విజయవంతమయ్యేందుకు రైతులు, గ్రామస్థులు సర్వే బృందాలకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఆర్డీఓ శ్రీనివాస్ రెడ్డి, ఏడీ (సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్) రాంరెడ్డి, తహశీల్దార్ సునీత, సర్వేయర్లు, ఇతర అధికారులు మరియు స్థానిక రైతులు పాల్గొన్నారు.

హలో నేతకాని.. చలో ఉస్మానియా!

- ఎస్సీ రిజర్వేషన్లలో నేతకానిలకు సామాజిక న్యాయం కల్పించాలి
- పోడు భూములకు పట్టాలు మంజూరు చేయాలి
- పలిమెల, పంకెనలో చలో ఉస్మానియా కార్యక్రమానికి ముమ్మరంగా సన్నాహాలు



పలిమెల, నవంబర్ 11 (క్రైమ్ మిర్రర్): నేతకాని హక్కుల సాధనకు సమరశంఖం.. సామాజిక న్యాయం కోసం ఐక్య ఉద్యమం! ఎస్సీ రిజర్వేషన్లలో నేతకాని కులస్తులకు తగిన న్యాయం చేయాలని, మారుమూల ప్రాంతాల్లో నివసిస్తున్న పేదలకు పోడు భూములపై హక్కులు కల్పించి వెంటనే పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 15న నిర్వహించనున్న 'హలో నేతకాని.. చలో ఉస్మానియా యూనివర్సిటీ' కార్యక్రమానికి పలిమెల మండలంలో సన్నాహాలు ఊపందుకున్నాయి. జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల మండల కేంద్రంతో పాటు పంకెన గ్రామంలో నేతకాని సంఘం ఆధ్వర్యంలో సన్నాహక సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కులస్తుల్లో చైతన్యం కల్పిస్తూ చలో ఉస్మానియా కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో తరలిరావాలని నాయకులు పిలుపునిచ్చారు.

రిజర్వేషన్లలో నేతకానిలకు అన్యాయం జరుగుతోందా?

ఈ సందర్భంగా నేతకాని సంఘం నాయకులు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో మాల, మాదిగల తర్వాత అత్యధిక జనాభా కలిగిన సామాజిక వర్గాల్లో నేతకాని కులం ఒకటని పేర్కొన్నారు. ఎస్సీ రిజర్వేషన్ల ప్రక్రియలో తమ సామాజిక వర్గానికి తగిన ప్రాతినిధ్యం, న్యాయం దక్కడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా స్పందించి నేతకాని కులానికి ప్రత్యేక గ్రూపు ఏర్పాటు చేసి, జనాభా ప్రాతిపదికన తగిన రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు.

పోడు భూములకు పట్టాలు ఎప్పుడిస్తారు?

మారుమూల ప్రాంతాల్లో నివసిస్తూ పోడు భూములపై ఆధారపడి జీవనం సాగిస్తున్న నిరుపేద నేతకాని కుటుంబాలకు ప్రభుత్వం న్యాయం చేయాలని కోరారు. అర్హులైన సాగుదారులకు నిబంధనల ప్రకారం పోడు భూముల పట్టాలు మంజూరు చేసి వారి జీవన భద్రతకు భరోసా కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

నవంబర్ 15న ఉస్మానియాకు కదలిరావాలి!

ఈ నెల 15న ఉస్మానియా యూనివర్సిటీలో నిర్వహించనున్న మహాసభను విజయవంతం చేయడానికి రాజకీయాలకు అతీతంగా నేతకాని కుల బాంధవులంతా ఏకతాటిపైకి రావాలని నాయకులు పిలుపునిచ్చారు. హక్కుల సాధన కోసం ఐక్యతే ప్రధాన బలమని, ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ ప్రాంతీయ కార్యక్రమానికి సాయిని ప్రసాద్ నేత కన్వీనర్‌గా వ్యవహరిస్తుండగా, జూడి ముసలయ్య, మురళీధర్ ఆదేశాల మేరకు సన్నాహక కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ఈ సమావేశాల్లో పంకెన గ్రామ సర్పంచ్ పాగె వైకుంఠం, వార్డు సభ్యుడు పాగె సంతోష్, నేతకాని యువ నాయకులు దుర్గం శశిధర్, పాగె విక్రమ్, నవదీప్, రాఘవేంద్ర, చిల్ముల రాంబాబు, అజయ్, పెద్దలు పాగె కిష్టయ్య, బానయ్య, మోహన్, జిల్లా అధ్యక్షుడు సెగ్గెం దినేష్ తదితర నేతకాని సంఘం నాయకులు, కులస్తులు పాల్గొన్నారు. జై భీమ్.. జై నేతకాని! నినాదాలతో సమావేశాలు మార్మోగాయి. నవంబర్ 15న జరిగే చలో ఉస్మానియా కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ తరలివచ్చి విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.

-- క్రైమ్ మిర్రర్, పలిమెల ప్రతినిధి

త్వరలోనే జర్నలిస్టులకు ఇళ్లే స్థలాలు

హైదరాబాద్ లో పూర్తవ్వగానే జిల్లాల్లో...

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి...



క్రైమ్ మిర్రర్ సైబరాబాద్ : రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో పనిచేస్తున్న అర్హులైన జర్నలిస్టులకు త్వరలోనే ఇళ్ల స్థలాలను అందించేందుకు చర్యలు చేపట్టినట్లు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేసారు. బుధవారం నాడు తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) రాష్ట్ర అధ్యక్షులు కె. విరాహత్ అలీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రాంనారాయణల నేతృత్వంలో యూనియన్ ప్రతినిధి బృందం సచివాలయంలో మంత్రిని కలిసి, ఇటీవల జరిగిన తమ సంఘ రాష్ట్ర కార్యవర్గ తీర్మానాలతో కూడిన వినతి పత్రాన్ని అందించింది. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల విషయంలో ఇటీవల ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, రాష్ట్ర సమాచార, రెవెన్యూ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలు చేసిన సానుకూల ప్రకటనపై తమ సంఘ కార్యవర్గ సమావేశం కృతజ్ఞతలు తెలపడంతో పాటు ఈ ప్రక్రియను వేగవంతం చేసి జర్నలిస్టుల్లో నెలకొన్న ఆందోళనకు తెరదించాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం చేసినట్లు విరాహత్ అలీ, రాంనారాయణలు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అలాగే మరో ప్రధాన సమస్య అయిన ఆరోగ్య పథకాన్ని అమలు చేసి, జర్నలిస్టుల ప్రాణాలకు ప్రభుత్వం భద్రతా కల్పించాలని తమ సంఘం చేసిన తీర్మానాన్ని వారు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై మంత్రి స్పందిస్తూ ముందుగా హైదరాబాద్ లో పనిచేస్తున్న జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, త్వరలోనే ఇళ్ల స్థలాలు అందిస్తామన్నారు. ఈ ప్రక్రియ పూర్తి అయిన వెంటనే జిల్లాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులకు కూడా ఇళ్ల స్థలాలు అందించేందుకు చర్యలు చేపడతామని శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేసారు. మంత్రిని కలిసిన ప్రతినిధి బృందంలో యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి, రాష్ట్ర కోశాధికారి మోతే వెంకట్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఏ.రాజేష్ లు ఉన్నారు.

ఆదివాసుల బతుకులను బుగ్గిపాలు చేసిన అటవీ అధికారులు!

- పంట కుప్పలకు నిప్పు.. గుడిసెల ధ్వంసం.. కత్తులతో బెదిరింపులంటూ బాధితుల ఆవేదన
- 20 ఏళ్లుగా అడవినే నమ్ముకుని జీవిస్తున్న గుత్తికోయ కుటుంబాలకు తీరని అన్యాయం.. బాధితులను ఆదుకోవాలి, ఘటనపై సమగ్ర విచారణ జరపాలి
- దాడికి పాల్పడ్డ అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి: తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్ మౌర్య డిమాండ్







క్రైమ్ మిర్రర్ పలిమేల ప్రతినిధి: అడవినే నమ్ముకుని బతుకుతున్న ఆదివాసుల జీవితాల్లో అటవీ అధికారులు చిచ్చుపెట్టారనే ఆరోపణలు పలిమెల మండలంలో తీవ్ర కలకలం రేపుతున్నాయి. రెక్కల కష్టంతో పండించుకున్న పంటను కళ్లముందే బూడిద చేశారని, నివాస గుడిసెలను ధ్వంసం చేశారని, కనీసం తినడానికి దాచుకున్న బియ్యాన్ని సైతం మట్టిపాలు చేశారని గుత్తికోయ ఆదివాసీ కుటుంబాలు కన్నీరుమున్నీరవుతున్నాయి. బతుకుదెరువు కోసం అడవిని ఆశ్రయించిన నిరుపేద కుటుంబాలను నిరాశ్రయులుగా మార్చడం ఎంతవరకు న్యాయమని ప్రజాసంఘాల నాయకులు ప్రశ్నిస్తున్నారు.

20 ఏళ్ల జీవన పోరాటానికి ఒక్కసారిగా తెర!

పలిమెల గ్రామ పరిధిలోని అటవీ ప్రాంతంలో గత ఇరవై ఏళ్లుగా గుడిసెలు వేసుకుని, చిన్నపాటి వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్న ఆదివాసీ కుటుంబాలపై అటవీ అధికారుల చర్యలు తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయని తెలంగాణ ప్రజా ఫ్రంట్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్ మౌర్య ఆరోపించారు. ఏళ్ల తరబడి కష్టపడి సాగుచేసుకున్న పంటను కాపాడుకునే క్రమంలో ఉన్న నిరుపేదలపై ఈ తరహా చర్యలు అమానవీయమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

కళ్లముందే వరి కుప్పలు బుగ్గిపాలు!

బాధితుల కథనం ప్రకారం.. చేతికందిన వరి పంటను కోసి కుప్పలుగా వేసుకున్న సమయంలో అటవీ అధికారులు, మరికొందరు అక్కడికి వచ్చి భయభ్రాంతులకు గురిచేశారని ఆరోపించారు. మహిళలు, వృద్ధులు అనే కనికరం లేకుండా కత్తులతో బెదిరించారని గుత్తికోయ గూడెం పెద్ద దుర్గా కన్నీటిపర్యంతమయ్యారు. సుమారు 20 నుంచి 25 బస్తాల ధాన్యం కుప్పలను ధ్వంసం చేయడంతో పాటు గుడిసెల వద్ద ఉన్న బియ్యం, నివాస సామగ్రి, పంట కుప్పలకు నిప్పంటించారని తెలిపారు. ప్రాణభయంతో చిన్నపిల్లలు, మహిళలు అక్కడి నుంచి పరుగులు తీయాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు.

తాతల జ్ఞాపకాలనూ వదల్లేదా?

విరసం నాయకుడు బాలసాని రాజయ్య మాట్లాడుతూ.. పంటను ధ్వంసం చేయడమే కాకుండా ఆదివాసుల కనీస జీవన అవసరాలనూ చిన్నాభిన్నం చేశారని ఆరోపించారు. తరతరాలుగా తమ కుటుంబాలు ఉపయోగిస్తున్న సొరకాయ బూరెలను పగలగొట్టారని, తినేందుకు దాచుకున్న బియ్యాన్ని ప్లాస్టిక్ సంచుల నుంచి బయటకు పారబోసి మట్టిపాలు చేశారని తెలిపారు. పంట పొలాల్లో రక్షణ కోసం ఏర్పాటు చేసుకున్న మంచెలను తగలబెట్టారని, మరో మంచెపై కప్పుకున్న టార్పాలిన్లను ధ్వంసం చేశారని పేర్కొన్నారు. సెల్‌ఫోన్లను సైతం బలవంతంగా తీసుకెళ్లారని బాధితులు ఆరోపిస్తున్నారని తెలిపారు. వర్షం, ఎండ, చలి నుంచి రక్షణ పొందేందుకు కనీసం నీడ కూడా లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.

కుటుంబాలు ఎలా బతకాలి? ప్రభుత్వానికి ఆదివాసుల ప్రశ్న

ఏళ్ల తరబడి కష్టపడి పండించుకున్న ధాన్యం, నివాస సామగ్రి ఇలా నాశనమైతే తమ కుటుంబాలను ఎలా పోషించుకోవాలని బాధిత ఆదివాసీ రైతులు ప్రశ్నిస్తున్నారు. నష్టపోయిన గుత్తికోయ కుటుంబాలకు ప్రభుత్వం తక్షణ ఆర్థిక సహాయం అందించాలని, జరిగిన నష్టాన్ని అంచనా వేసి పరిహారం చెల్లించాలని కోరుతున్నారు.

అధికారులపై చర్యలు తీసుకోవాలి.. బాధితులకు న్యాయం చేయాలి

ఈ ఘటనపై జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి సమగ్ర విచారణ జరపాలని, బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని పీక కిరణ్ మౌర్య డిమాండ్ చేశారు. బాధ్యులుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న అటవీ సిబ్బందిపై విచారణ జరిపి, తప్పు నిర్ధారణైతే చట్టప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని కోరారు. బాధిత కుటుంబాలకు తక్షణ నష్టపరిహారం అందించి, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

బాధితులను పరామర్శించిన ప్రజాసంఘాల నాయకులు

నష్టపోయిన పొలాలు, బాధిత కుటుంబాలను సందర్శించిన వారిలో తెలంగాణ అసంఘటిత కార్మిక సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు ఐతే బాపు, తెలంగాణ రైతు పోరాట వేదిక రాష్ట్ర అధ్యక్షుడు దాసరి రమేష్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా నాయకుడు రామగిరి రాజు, మాల మహానాడు పలిమెల మండల అధ్యక్షుడు ఎర్ని సుధాకర్ తదితర ప్రజాసంఘాల నాయకులు ఉన్నారు. బాధితుల ఆరోపణలపై అటవీ శాఖ అధికారులు, జిల్లా యంత్రాంగం స్పందించి వాస్తవాలను వెల్లడించాల్సిన అవసరం ఉంది. ఆదివాసుల జీవనోపాధి, ఆహారం, నివాసం దెబ్బతిన్నాయన్న ఆరోపణలపై నిష్పక్షపాత విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

సదర్ ఉత్సవాల్లో పాల్గొన్న ఆదర్శ్ రెడ్డి

యాదవుల ఐక్యత, ఆత్మగౌరవానికి ప్రతీక సదర్ ఉత్సవాలు

రామచంద్రపురంలో ఘనంగా వేడుకలు..

ముఖ్య అతిథులుగా ప్రజాప్రతినిధులు, నాయకులు



పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి, నవంబర్ 11: యాదవ సోదరుల ఐక్యత, ఆత్మగౌరవం, సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సదర్ ఉత్సవాలు రామచంద్రపురంలో ఘనంగా నిర్వహించారు. శ్రీనివాస్ నగర్ కాలనీ మార్కెట్ యార్డులో యాదవ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్, తెలంగాణ యాదవ కార్పొరేషన్ చైర్మన్ మారబోయిన రఘునాథ్ యాదవ్, పటాన్‌చెరు బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆదర్శ్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం వికాస్ ఏర్పాటు చేసిన సదర్ ఉత్సవాల్లోనూ పాల్గొని దున్నపోతుల ప్రదర్శనను తిలకించారు. యాదవ సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ.. సదర్ ఉత్సవాలు యాదవుల ఐక్యత, ఆత్మగౌరవం, తరతరాల సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తాయన్నారు. యువత విద్య, ఉద్యోగ, వ్యాపార రంగాల్లో అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్, మెట్టు కుమార్ యాదవ్, పుష్ప నగేష్ యాదవ్, అంజయ్య యాదవ్, బీఆర్ఎస్ నాయకులు కుమార్ గౌడ్, జగన్నాథ్ రెడ్డి, పరమేష్ యాదవ్, భాస్కర్ ముదిరాజ్, ఐలేష్ యాదవ్, యాదవ సంఘాల నాయకులు రమేష్ యాదవ్, నవీన్ యాదవ్, ఉత్సవ కమిటీ సభ్యులు, యువకులు, యాదవ సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రేషన్ దుకాణాలపై సివిల్ సప్లై స్పెషల్ టీం మెరుపు దాడులు!

మునుగోడు మండలంలో ఆకస్మిక తనిఖీలు..

డీలర్లకు అధికారుల హెచ్చరికలు



మునుగోడు క్రైమ్ మిర్రర్ (నవంబర్ 11): మునుగోడు మండలంలోని కొంపెల్లి, చీకటి మామిడి తదితర గ్రామాల్లో బుధవారం రాష్ట్ర సివిల్ సప్లై స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ టీం అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. చౌకధరల రేషన్ దుకాణాల్లో ఒక్కసారిగా ప్రత్యక్షమైన అధికారులు బియ్యం నిల్వలు, పంపిణీ రికార్డులు, ఈ-పాస్ యంత్రాల పనితీరును క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ తనిఖీల్లో స్పెషల్ సివిల్ సప్లై ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు లక్ష్మారెడ్డి, రామారావులు రేషన్ దుకాణాలను తనిఖీ చేసి, ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం లబ్ధిదారులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలని డీలర్లకు సూచించారు. రేషన్ సరుకుల పంపిణీలో ఎలాంటి అక్రమాలకు పాల్పడినా, నిబంధనలు ఉల్లంఘించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అధికారుల తనిఖీలతో రేషన్ డీలర్లలో అప్రమత్తత నెలకొంది. ఈ తనిఖీల్లో టీం సప్లై ఎస్ఐ నరసింహ, రిటైర్డ్ ఎస్ఐ జంగయ్య తదితరులు పాల్గొన్నారు. డీలర్లు జీడిమడ్ల యాదయ్య, కట్టమ్మ తదితరులు ఉన్నారు.